క్లుప్తంగా

15న కంటి వైద్య శిబిరం

భానుపురి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం సూర్యాపేట కార్యాలయం లో ఈ నెల 15వ తేదీన వరంగల్‌కు చెందిన మ్యాక్సీ శరత్ లేజర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యం లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తు న్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దండా శ్యాంసుందర్ రెడ్డి, సుధగాని నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించే వైద్య పరీక్షలకు పెన్షనర్లు, జర్నలిస్టులు తమ హెల్త్ కార్డులను వెంట తె చ్చుకోవాలని కోరారు. ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగానే చేయనున్నట్లు తెలిపారు.

అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్‌రెడ్డి

సూర్యాపేట : మండల పరిధిలోని బాలెంల గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ శైజల అధ్యక్షతన శనివారం అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులం దరూ అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని మం చిగ చదివి జ్ఞానవంతులు కావాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రభుత్వ న్యాయవాది తల్లమల్ల హసేన్, న్యాయ సేవా సంస్థ సభ్యుడు మారపాక వెంకన్న, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బొల్లెద్దు వెంక టరత్నం, న్యాయవాది, వ్యక్తిత్వ వికాస నిపుణు లు కోక రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత అందించాలి

భానుపురి : జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో జరిగే సామజిక ఉద్యమా లకు ఆర్థిక చేయూతనివ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. శనివారం ఆర్టీసీ బస్టాండ్‌లో ఆర్టీసీ ఉద్యోగుల వద్ద సామాజిక ఉద్యమ నిర్మా ణానికి విరాళాలు సేకరించారు. ఈ కార్యక్ర మంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాం బాబు, బత్తుల సుధాకర్, రజిత, స్వరూప, కిర ణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలి కుటుంబానికి పరామర్శ



సరిత చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు

సూర్యాపేటటౌన్ : ఈ నెల 4వ తేదీన రోడ్డు ప్రమాదంలో మరణించిన ప్రభుత్వ ఉపాధ్యా యురాలు, సీపీఎస్ ఉద్యోగిని సరిత కుటుంబ సభ్యులను శనివారం సీపీఎస్ ఉద్యోగుల సం ఘం నాయకులు పరామర్శించారు. ఉపాధ్యా యురాలి భర్త, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామలింగారెడ్డిని కలిసి పరామర్శిం చారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. పరామర్శిం చిన వారిలో సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్‌కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు గునగంటి నర్సింహ, నారాయణ, సతీష్‌కుమార్, సురభిశేఖర్, విజ య్, శ్రీనివాస్, సతీష్ తదితరులు ఉన్నారు.

ఎక్సైజ్ సిబ్బంది దాడులు.. సారా పట్టివేత

తుంగతుర్తి : ఎక్సైజ్ పోలీసులు, సివిల్ పోలీసుల ఆధ్వర్యంలో ఏనుకుంట తండా, మానాపురం గ్రామాల్లో సారా తయారు చేస్తున్న గృహాలపై శనివారం దాడులు నిర్వ హించారు. ఏనుకుంట తండాకు చెందిన బానోతు లింగమ్మ ఇంట్లో ఐదు లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు, ఎక్సైజ్ ఎస్ఐ గణేష్‌తో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

మహేష్ మృతికి సంతాపం



నల్లబ్యాడ్జీలు ధరించి సంతాపం తెలుపుతూ బైక్‌లపై వెళ్తున్న గ్రామస్తులు

అర్వపల్లి : సూర్యాపేట పట్టణంలోని మానసన గర్ వద్ద ఈ నెల 4న జరిగిన రోడ్డు ప్రమాదం లో గాయపడి చికిత్స పొందుతూ మృతిచెం దిన కాసర్లపహాడ్ గ్రామవాసి, ఆటోడ్రైవర్ కం పసాటి మహేష్ అంత్యక్రియలు శనివారం గ్రా మంలో జరిగాయి. ఈ సందర్భంగా గ్రామస్తు లు, ఆటో డ్రైవర్లు నల్లబ్యాడ్జీలు ధరించి సంతా పం తెలుపుతూ అర్వపల్లి నుంచి బైక్‌లు, ఆటో లపై ర్యాలీగా కాసర్లపహాడ్‌కు వెళ్లారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



తిరుమలగిరి మార్కెట్‌లో ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సామేల్



తిరుమలగిరిలో స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని, రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి శాసన సభ్యుడు మం దుల సామేల్ అన్నారు. శనివారం తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ యార్డును ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కెట్‌కు భారీగా ధాన్యం రావడంతో మార్కెట్ మొత్తం కలియ తిరిగి రైతులతో మాట్లా డారు. మార్కెట్‌కు అధికంగా ధాన్యం వచ్చిందని, వ్యాపారులు ధరలు తగ్గించవద్దని, పండించిన పం టలకు రైతులకు మద్దతు ధర వచ్చేలా చూడాలని ఆదేశించారు. ధాన్యానికి తక్కువ ధరలు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, లైసెన్సులు రద్దు చేస్తా మని హెచ్చరించారు. ఆరుగాలం కష్టపడి పండిం చిన రైతులకు అన్యాయం చేయవద్దని, గిట్టుబాటు ధర వచ్చే విధంగా అధికారులు చూడాలని ఆదేశిం చారు. వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు మౌలిక వసతులు కల్పించాలని, తాగు నీటి సౌకర్యం కల్పిం చాలని అన్నారు. ప్రతిరోజూ వ్యవసాయ మార్కెట్ నడిచే విధంగా టోకెన్ విధానాన్ని అమలు చేయా లని అధికారులకు సూచించారు. రైతులు ధాన్యంలో తేమ శాతం 17లోపు ఉండే విధంగా తీసుకు రావాలని, దీని ద్వారా పండిన పంటకు మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యా ర్డులో ఉన్న స్థలం సరిపోవడం లేదని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని పలువురు రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఎమ్మెల్యే మందుల సామేల్ జిల్లా కలెక్టర్ వెంక టరావుతో ఫోన్‌లో మాట్లాడారు. వ్యవసాయ



నూతనకల్ : ఎమ్మెల్యే మందుల సామేల్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న గ్రామస్తులు

మార్కెట్ యార్డులో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం ఎందుకు చేపట్టారని, ఇప్పటికే స్థలం కొరత ఉం దని, వెంటనే నిర్మాణాన్ని ఆపి ఆ స్థలంలో రైతులు ధాన్యం పోసుకునే విధంగా షెడ్డు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ చాగంటి అనసూయరాములు, పార్టీ మం డల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, సంకెపల్లి కొండల్ రెడ్డి, సుంకరి జనార్దన్, పాలకుర్తి రాజయ్య, జమ్మి లాల్, సుధాకర్, నాయకులు రాము గౌడ్, రోశయ్య, లక్ష్మయ్య, వ్యాపారులు సంకెపల్లి నర్సింహారెడ్డి, రా పాక సోమేష్, సామ ఆంజనేయులు పాల్గొన్నారు.

సమావేశాన్ని విజయవంతం చేయాలి

తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ కోరారు. శనివారం సూర్యాపేట రోడ్డు వైపు ఉన్న సభాస్థలిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. భువనగిరి పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఆదివారం తిరుమలగిరిలో నియోజక వర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమా వేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భువనగిరి పార్ల మెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిర ణ్‌కుమార్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధిస్తా రని తెలిపారు. ఈ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇన్‌చార్జ్, మునుగోడు శాసన సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర రెడ్డి, పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, నాయకులు పాలకుర్తి రాజయ్య, సుంకరి జనార్దన్, యాదవరెడ్డి, నర్సింహారెడ్డి, రాము గౌడ్, అబ్బాస్, రాపాక సోమే ష్, బర్ల సోమనర్సయ్య, నాతి వీరమల్లు, ఖలీమ్, తిరుమని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత

నూతనకల్ : మండల పరిధిలోని మిర్యాల గ్రామం లో శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్స వానికి హాజరుకావాలని కోరుతూ ఎమ్మెల్యే మం దుల సామేల్‌కు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ నెల 17న నిర్వహించే శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొ నాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గోరుగంటి రామచందర్‌రావు, మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య, దరిపెల్లి వీరన్న, అనం తుల శ్రీనివాస్, ఇరుగు కిరణ్, కాస శంకర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠాపన



సీతారాంపురంలో ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న భక్తులు

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని సీతారాంపురం కాలనీలో సీతారామలక్ష్మణ, ఆంజనేయ విగ్రహాల ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు శనివారం వైభవంగా జరిగాయి. గ్రామస్తుల సహ కారంతో గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆల యంలో ఈ వేడుకలను వేదపండితులు ఘనంగా నిర్వహించారు. గ్రామ పురోహితులు ఇరువంటి శివ రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను జరిపారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ

పొట్లపహాడ్ గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం సురమాంబ సమేత కంఠ మహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలను గత మూడు రోజులుగా నిర్వహిస్తున్నారు. శనివారం విగ్రహాల ప్రతిష్ఠ సంద ర్భంగా కమిటీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపు జరి పారు. వేడుకల్లో బీజేవైఎం రాష్ట్ర నాయకుడు సంకినేని వరుణ్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహ కులు, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

రూ.50 వేల విరాళం

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి మందిరంలో భోజనశాల నిర్మాణానికి నడిగూడేనికి చెందిన పందిరి రాజిరెడ్డి, అన్నపూర్ణ దంపతులు శనివారం ఆలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రూ.50,116 విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరా వు, ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, ఆలయ పూజారి రాజశేఖర్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయాలి



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న డీఎస్పీ రవి

సూర్యాపేట : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక తను వెలికి తీసేలా ఉపాధ్యాయులు ప్రోత్సహిం చాలని డీఎస్పీ రవి అన్నారు. సూర్యాపేట పట్టణం లోని శ్రీ చైతన్య పాఠశాలలో గత నెలలో నిర్వహిం చిన ఏఎస్‌టీఎస్ఓ ఫైనల్ లెవల్ పరీక్షల్లో శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన 500మంది విద్యార్థులు పాల్గొ న్నారు. అందులో 156మంది స్వర్ణ పతకాలను, 285 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్లను సాధిం చారు. ఈ సందర్భంగా ఫలితాలు సాధించిన విద్యా ర్థులను శనివారం డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రవి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సుధాకర్, కో ఆర్డినేటర్ నాగేందర్, ప్రిన్సిపాల్ సతీష్, స్కూల్ డీన్ ప్రవీణ్, ఐపీఎల్ ఇన్‌చార్జ్ కేఎస్ ఆర్, బ్యాచ్ ఇన్‌చార్జ్ మంగిరెడ్డి, పాఠశాల ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థిని గెలిపించాలి

నాగారం : భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పులుసు సత్యం కోరారు. శనివారం మం డల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యక ర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. చిన్నతనం నుంచే వామపక్ష రాజకీయాలకు ఆకర్షితుడై నిరం తరం, నిజాయితీగా ప్రజల పక్షాల పోరాడుతున్న వ్యక్తి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాల న్నారు. రాజ్యాంగ సంస్థలను ధ్వంసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించి, సీపీఎంను గెలిపించాల న్నారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దేవరకొండ యాదగిరి, సీఐటీయూ మండల



మాట్లాడుతున్న పులుసు సత్యం

కన్వీనర్ గూడపూరి వెంకటేశ్వర్లు, కండె భిక్షం, దర్శన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న స్నేహితులు

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల గ్రామానికి చెందిన కోనేటి సతీష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. దీంతో అతడి చిన్ననాటి స్నేహితు లు, తనతో కలిసి చదువుకున్న విద్యార్థులు కలిసి రూ.20 వేలు ఆర్థికసాయాన్ని శనివారం మృతుడి తల్లి ఉపేంద్రకు అందజేశారు. తమ స్నేహితులకు ఏ ఆపద వచ్చినా ఆదుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్ర మంలో సతీష్ స్నేహితులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తుంగతుర్తి : తుంగతుర్తి మండల పరిధిలోని కొత్త గూడెం గ్రామానికి చెందిన ఆలకుంట్ల వెంకన్న ఇటీ వల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో శని వారం మృతుడి కుమారుడు బాలకృష్ణ మిత్రులు వెంకన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. బాధిత కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. సహా యం అందజేసిన వారిలో మట్టపల్లి సంతోష్, కాసర్ల పరశురాములు, సుధీర్, రమేష్, సందీప్, సమ్మ య్య, మధుబాబు, సతీష్, గంగయ్య, నవీన్, సురే ష్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశాన్ని జయప్రదం చేయాలి

నూతనకల్ : తిరుమలగిరిలో ఆదివారం నిర్వహిం చే కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజ యవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడారు. భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం ఎమ్మెల్యే సామేల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సన్నాహక సమావేశానికి ఎన్నికల నిర్వహణ ఇన్ చార్జ్, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి, దరిపెల్లి వీరన్న, మేడిపల్లి అశోక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సీతారాంపురంలో పశువైద్య శిబిరం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అర్వపల్లి గ్రామ పంచాయతీ ఆవాసం సీతారాం పురం గ్రామంలో శనివారం ఉచిత పశువైద్య శిబి రాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 90 పశువు లకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది మాట్లాడుతూ రైతు లు తప్పనిసరిగా తమ పశువులకు టీకాలను వేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ బి. అర్జున్, సిబ్బం ది యాకయ్య, యాదగిరి, రైతులు సుంకరి వెం కన్న, పాలడుగు నర్సింహ, కుర్రె రాజు, పాల్వాయి లింగయ్య, గుర్రాల సంతోష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

మద్దిరాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేయా లనే లక్ష్యంతో మండల పరిధిలోని 16 పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలలుగా గుర్తించిందని ఎంపీ డీఓ సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆయా గ్రామాల వీఓఏలతో సమావేశంలో మాట్లాడారు. ప్రతి పాఠశాల అభివృ ద్ధి కోసం ప్రభుత్వం రూ.1.60లక్షలను అందజేయ నుందని తెలిపారు. ఇప్పటికే విద్యుత్, ఫ్యాన్స్ ఇతర పనుల కోసం రూ.25వేలు జమ అయినట్లు తెలిపారు. కావున వెంటనే పాఠశాలల్లో పనులను మొదలు పెట్టాలని అన్నారు. అందుకు ప్రధానోపా ధ్యాయులకు వీఓఏలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రధానోపాధ్యా యులు, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

గంగదేవమ్మ విగ్రహ ఊరేగింపు

నాగారం : నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో గంగదేవమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన సంద ర్భంగా యాదవ సంఘం నాయకులు శనివారం అమ్మవారి విగ్రహ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో అమ్మవారికి గణపతి పూజ, అంకురార్పణ, పుణ్యాహవచనం, రక్షాబంధనం వం టి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం గంగ దేవమ్మ తల్లి విగ్రహాన్ని గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగించారు. భక్తులు టెంకాయలు సమ ర్పించి,జలబిందెలతో మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో అర్చకులు కాశీ లక్ష్మణ శర్మ, వేణుశా



గంగదేవమ్మ విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

స్త్రి, దుర్గాప్రసాద్ శర్మ, భక్తులు, యాదవ కులస్తులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

తిరుమలగిరి : తిరుమలగిరి మండల పరిధిలోని అనంతారం గ్రామంలో బిక్కేరు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న 4 ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ కె.సత్యనారాయణ శనివారం తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కేసులు నమోదవుతాయని హెచ్చరించారు.

సైబర్‌నేరాలపై అవగాహన

మద్దిరాల : మండల పరిధిలోని కుంటపల్లి గ్రామం లో సైబర్‌నేరాల నియంత్రణపై పోలీసుల ఆధ్వ ర్యంలో శనివారం ప్రజలకు అవగాహన కల్పించా రు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మధు నాయుడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



మహ్మదాపురంలో కొనుగోలు కేంద్రం వద్ద అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

పెన్‌పహాడ్ : ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవం తం చేయాలని బీఎస్ లత అధికారులను ఆదేశిం చారు. శనివారం మండల పరిధిలోని సింగారెడ్డిపా లెం, మహ్మదాపురం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. రైతులకు తగు సౌకర్యాలు కల్పించాల న్నారు. కేంద్రాల నిర్వాహకులు కావాల్సిన గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలిం చాలని సూచించారు. ధాన్యాన్ని మిల్లర్లు దింపుకు నేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో డీఎస్ఓ మోహన్‌బాబు, సివిల్ సప్లయ్ డీఎం రాములు, తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఏఓ కృష్ణసందీప్, ఏఎస్ఓ పుల్లయ్య, ఏపీఎం అజయ్ నాయక్, ఆర్ఐలు స్వప్న, మట్టయ్య, ఏఈఓ మనో జ్, గోపి, సీసీ చెన్నయ్య, విజయ, స్వరూప, శైలజ, నీరజ, సుమతి, చంద్రకళ, లలితమ్మ, ఇందిరమ్మ, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రూ.500 బోనస్ ఇవ్వాలి



బందరామారంలోని ఐకేపీ కేంద్రంలో వరి ధాన్యం వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి : రైతులు పండించిన వరి ధాన్యానికి కాం గ్రెస్ ప్రభుత్వం క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాల ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాడికొండ సీతయ్య డిమాండ్ చేశారు. శనివారం బంద రామారంలో ఐకేపీ కేంద్రం వద్ద నిరసన తెలుపుతూ మాట్లాడారు. ఎన్నికల ముందు ధాన్యానికి క్వింటా కు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించి అధికారం లోకి వచ్చిన తర్వాత ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. మాయమాటలు చెప్పి రైతులను, ప్రజల ను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. రైతులకు ఇచ్చిన మాటను ప్రభుత్వం నిల బెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఐకేపీ కేంద్రాల్లో అమ్ముకున్న రైతులతో పాటు వ్యవసాయ మార్కె ట్లలో ధాన్యం అమ్ముకున్న రైతుల లెక్కలు తెప్పించు కుని వారికి కూడా బోనస్ చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, సైదులు, పులుసు ఉప్ప లయ్య, సోమనరసయ్య, దేవేంద్రయ్య, బక్కయ్య, నరేష్, ఉప్పలయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం లోయపల్లి గ్రామంలో శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీని శనివారం ఆలయంలో ఎన్నుకు న్నారు. నూతన అధ్యక్షుడిగా ఎర్రబోతు శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యక్షులుగా గాదరి లక్ష్మయ్య, తవిటి వీరాచారి, ప్రధాన కార్యదర్శిగా మంచాల వెంకన్న లను ఎన్నుకున్నారు. అలాగే ఆలయ కమిటీ సభ్యు లుగా సైదులు, జనార్దన్, వెంకటేశ్వర్లు ఎన్నిక య్యారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



నూతన కమిటీ సభ్యులు

19 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం



జాజిరెడ్డిగూడెంలోని కేంద్రంలో ధాన్యం బస్తాలు నింపుతున్న హమాలీలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా 19 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. సెర్ప్ ఆధ్వర్యంలో16, రైతు సంఘాల ఆధ్వర్యంలో 2, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఒకటి చొప్పున కేంద్రా లను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు సుమారు 20 వేల క్వింటాల వరకు ధాన్యాన్ని కొనుగోలు చేశారు. మండల నోడల్ అధికారి అయిన తహసీల్దార్ జక్క ర్తి శ్రీనివాసులు, సెర్ప్ ఏపీఎం వలిశెట్టి మల్లేష్ ప్రతి రోజు కేంద్రాల్లో తిరుగుతూ ధాన్యం కొనుగోళ్లను పర్యవేక్షిస్తున్నారు.

పోలీసుల కవాతు



జాజిరెడ్డిగూడెంలో కవాతులో పాల్గొన్న సీఐ రఘువీర్‌రెడ్డి, ఎస్ఐ యాకూబ్

అర్వపల్లి : పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జర గడానికి రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరిం చాలని నాగారం సీఐ రఘువీర్‌రెడ్డి కోరారు. మండ లంలోని పర్సాయపల్లి, కోడూరు, కొమ్మాల గ్రామా లలో శనివారం కేంద్ర పారామిలటరీ బలగాలు కవాతును నిర్వహించాయి. కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ యాకూబ్, ఏఎస్ఐ రామకోటి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

మోతె : ప్రకృతి వ్యవసాయం చేపట్టి మనతో పాటు మన భావితరాలకు ఆరోగ్యం అందించవచ్చని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మొలుగూరి గోపయ్య అన్నారు. మోతె మండలంలోని రావికుంటతండా లో కూరగాయలు సాగు చేపట్టిన రైతులకు శనివా రం ఆయన ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించి మాట్లాడారు. రసాయనాలు ఉపయోగించి కూరగాయల సాగు చేయడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. నేల సారం పెర గాలంటే పచ్చి రొట్ట ఎరువులు, పశువుల ఎరువు, ఆకులు, అలములు వంటి వ్యర్థ పదార్థాలు వాడాల న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మల్సూర్, రైతులు వెంకటేష్, రమేష్, బీక్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

అర్వపల్లి : మండల పరిధిలోని అడివెంల గ్రామం లో ముస్లింలకు చెందిన పీర్లకొట్టం పూర్తిగా శిథిల మైంది. దీంతో రేఖ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకు రాలు డాక్టర్ బోయలపల్లి రేఖ స్పందించి స్వచ్ఛం దంగా తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో పీర్లకొట్టంనకు భవ నాన్ని నిర్మించ తలపెట్టారు. ఈ మేరకు శనివారం గ్రామంలో పీర్లకొట్టం భవన నిర్మాణానికి శంకుస్థా పన చేశారు. సుమారు రూ.5లక్షల వ్యయంతో భవనాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విరివిగా చేపడు తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మడ్డి పద్మ, ముస్లింలు దస్తగిరి, యాబూబ్, జానిమియా, జానిపాష, మదార్‌సాబ్, సుల్తాన్, ఉమర్, జానిబాబా, రహీం, అన్వర్, శ్రీను, రహీం తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ట్రస్టు వ్యవస్థాపకురాలు